క్లుప్తంగా

నేడు, రేపు ఇన్‌ఫెర్టిలిటీ స్పెష లిస్టు వైద్యుల రాష్ట్ర సదస్సు



సదస్సు బ్రోచర్ విడుదల చేస్తున్న డాక్టర్ విష్ణుప్రియ తదితరులు

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని మౌర్య ఇన్ హోటల్‌లో ఈ నెల 21, 22వ తేదీల్లో ఇండియన్ సొసైటీ ఆఫ్ అసిస్టెంట్ రీ ప్రొడక్షన్(ఐఎస్ఏఆర్) పేరుతో రాష్ట్రస్థాయి ఇన్‌ఫెర్టిలిటీ వైద్యుల సదస్సు నిర్వహించనున్నట్లు కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డాక్టర్ విష్ణుప్రియ చెప్పారు. శుక్రవారం గాయత్రి ఎస్టేట్‌లోని తన క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి హాజరవుతార న్నారు. గౌరవ అతిథులుగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రామచంద్రనాయుడు, కాగ్సి ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటరమణ వస్తారన్నారు. ఈ సదస్సు లో ఐఎస్ఏఆర్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఆశా భక్షి హాజరై రికరెంట్ ఇన్‌ప్లాంటేషన్ ఫెయిల్యూర్ అనే అంశంపై మాట్లాడతారని తెలిపారు.

బ్రాహ్మణ సంఘ సభ్యత్వాలకు నేడు ఆఖరు

కర్నూలు (అర్బన్): ఈనెల 29న జరగనున్న నగర బ్రాహ్మణ సంఘ ఎన్నికలకు సంబంధించి సభ్యత్వాలు నమోదు చేసుకునేందుకు ఈనెల 21వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని ఎన్ని కల అధికారి క్లో వేణుగోపాల శర్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కర్నూలు నగర పరిధిలోని బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో సభ్య త్వాలు స్వీకరిస్తున్నారని, ఇంకా మిగిలినవారు నేటి సాయంత్రంలోగా సభ్యత్వాలు తీసుకోవా లన్నారు. సభ్యత్వాలు తీసుకున్నవారికి గుర్తింపు కార్డులు అందించి ఓటు హక్కు కల్పిస్తామన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కర్నూలు(సెంట్రల్): విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశా రు.శుక్ర వారం ఆ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. కేవలం రోజుల్లోనే బిల్లులు కొట్టాల ని అధికా రులు, కాంట్రాక్టర్లు వేధిస్తుండడంతో రీడర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో కర్నూలుకు పతకాలు

కర్నూలు (టౌన్) : ఈనెల 14 నుంచి 16 వరకు అమలాపురంలో నిర్వహించిన 11 వ ఆంధ్రప్ర దేశ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కర్నూలు బాల బాలికలు పతకాలు సాధించారు. వారిని పవర్ లిఫ్టింగ్ అసోసియే షన్ ఉపాధ్యక్షుడు మోసామియా, వేణుగోపాల్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. పత కాలు సాధించిన వారిలో బాలుర విభాగంలో లక్ష్మీనరసింహ (59 కిలోలు), ఉమా మహేశ్వర రావు (120 కిలోలు), బాలికల విభాగంలో పల్లవి (43 కిలోలు) ఉన్నారు.

ఏబీసీ కెనాల్‌కు నీరు వదలాలి

కర్నూలు(సెంట్రల్): హంద్రీనీవా ప్రధాన కాలు వకు తూము ఏర్పాటు చేసి ఏబీసీ కెనాల్‌కు నీరు వదలాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తుంగభద్ర దిగువ కాలుక కింద ఉన్న ఏబీసీ కెనాల్ ద్వారా ఆలూరు, చిప్ప గిరి, హలహర్వి మండలాల్లో దాదాపు 14,265 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అయితే ప్రస్తుతం తుంగభద్ర నుంచి కేటాయిం చిన మేరకు నీరు రాకపోవడంతో రైతులు వేసుకు న్న పంటలు ఎండిపోతున్నాయన్నారు. కార్యక్ర మంలో నాయకులు ఎస్.మునెప్ప, కె.జగన్నాథం , పి.రామకృష్ణారెడ్డి, వి.నాగరాజు పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కర్నూలు(హాస్పిటల్): ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసు కోవాలని మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు శెట్టి చెప్పారు. శుక్రవారం నగరంలోని శరీన్‌నగర్ యూపీహెచ్‌సీ పరిధిలోని ఆదిత్య నగర్‌లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొని పరిసరాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అనారోగ్యం సోకిన తర్వాత ఇబ్బంది పడటం కన్నా ముందు జాగ్రత్తలు పాటించడం మేలని తెలిపారు. ప్రధానంగా డెంగీ, మలేరి యా, చికున్‌గున్యా, ఫైలేరియా వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్త పడాలన్నారు. వ్యాధిలక్షణాలు కనిపిస్తే వైద్యులను కలిసి చికిత్స తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో చం ద్రశేఖర్‌రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి, ఆరోగ్య కార్యకర్త రేణుక, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

ఎస్టీపీల ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టండి

కర్నూలు (టౌన్) : ఎస్టీపీల (మురుగు నీటి శుద్ధి కేంద్రాలు) ఏర్పాటుకు సంబంధించి స్థల సేకరణ చేపట్టాలని నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా రోగ్య సాంకేతిక శాఖ ఇంజినీర్లతో కలిసి కమిషనర్ నగరంలో పర్యటించారు. రూ.135 కోట్లతో ఏర్పాటు చేయనున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాలను సుంకేసుల రోడ్డులోని తుంగ భద్ర నది ఒడ్డున పాత పంప్ హౌస్, అలాగే హిందూ శ్మశాన వాటికలను పరిశీలించారు.

హలో.. ప్రాణాలు గాల్లో!

- డ్రైవింగ్‌లో విపరీతంగా పెరిగిపోతున్న ఫోన్ వినియోగం
- రెండేళ్లలో 12 వేలకు పైగా కేసులు నమోదు
- రూ.1.24 కోట్లు జరిమానా
- అయినా, వాహనదారుల్లో కనిపించని మార్పు
- ప్రాణాలు కోల్పోతున్న పలువురు

☛ కర్నూలు బుధవారపేట పెట్రోల్ బంకు సమీపం లో జూన్ 8వ తేదీన బస్సు ఢీకొన్న ప్రమాదంలో వైద్య విద్యార్థి తేజేశ్వర్‌రెడ్డి మృతిచెందాడు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ బస్సును గమనించకుండా ద్విచక్ర వాహనంపై పూర్తిగా కుడివైపు వెళ్లడం వల్లే ప్రమాదం జరిగిందని సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీ సులు గుర్తించారు.

☛ ఎమ్మిగనూరువాసి మంత్రాలయంలో శుభకా ర్యానికి హాజరై ద్విచక్ర వాహనంపై తిరుగు వచ్చే సమయంలో ఒకే చేతితో సెల్‌ఫోన్ మాట్లాడుతూ మరో చేతితో డ్రైవింగ్ చేస్తున్నాడు. సమీపంలోని వాగు నుంచి ఒక్కసారిగా గేదెలు రోడ్డుపైకి ఎక్కడం తో వాటిని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు.

☛ ఈ రెండు ప్రమాదాలే కాదు.. వాహనంపై వెళ్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడు తున్న సంఘటనలు జిల్లాలో తరచూ చోటు చేసుకుంటున్నాయి. అయినా, మార్పు రావడం లేదు. ఇప్పటికీ పలువురు డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై విలు వైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

కర్నూలు: సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు జిల్లాలో భారీగా పెరుగుతున్నాయి. రెండేళ్ల కాలంలో దాదాపు 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. రూ.1.24 కోట్లు జరిమానా చెల్లించారు. పోలీసులు చలానాలు విధి స్తున్నప్పటికీ తగ్గడం లేదు. ట్రాఫిక్ పోలీసుల గణాం కాల ప్రకారం ఏటా 10 నుంచి 20 శాతం చొప్పున పెరుగుదల ఉంటోంది. వాహనం నడుపుతూ ఫోన్ వినియోగించడం వల్ల డ్రైవింగ్ నుంచి దృష్టి మర లుతుంది. డ్రైవింగ్‌లో ఆఫీస్ టెలికాన్ఫరెన్స్‌లు, స్నేహి తులు, బంధువులతో మాట్లాడుతుంటారు. సం భాషణ మీదే దృష్టి ఉండటంతో వెనుక, పక్కన వచ్చే వాహనాలను గమనించలేరు, హారన్ వినిపించదు. దీంతో వాహనాలు ఢీకొట్టే ప్రమాదం ఉంది. ఫోన్ వినియోగిస్తే ఒకే చేతితో వాహనాలు నడిపేటప్పుడు అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు లేదా ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి అదుపు తప్పి ప్రమాదం బారిన పడే అవకాశం ఎక్కువ. ఒక చేతిలో హ్యాండిల్, స్టీరింగ్.. ఇంకో చేతిలో ఫోన్ పట్టుకుం టారు. కొన్నిసార్లు ఫోన్ జారిపోతుంటే పట్టుకోబోయి ప్రమాదానికి గురైన ఉదంతాలు ఉన్నాయి.

సగటున 15 శాతం....

ట్రాఫిక్ పోలీసుల అధ్యయనం ప్రకారం నగరంలో రోడ్ల మీదికి వచ్చే వాహనదారుల్లో సుమారు 15 శాతం మంది సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తు న్నారు. హ్యాండ్ ఫ్రీ మోడ్ (బ్లూ టూత్ ఇయర్ ఫోన్స్) వంటి పరికరాలు వాడేవారు 10 నుంచి 20 శాతం ఉంటారని అంచనా. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసే వారిలో 18 నుంచి 40 ఏళ్ల లోపు వారు ఎక్కువగా ఉన్నట్లు నమోదవుతున్న కేసుల గణాంకాలు తెలు పుతున్నాయి. వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడటం చాలా ప్రమాదకరం. కార్లు, బైకులలో వెళ్లే వాహనచోదకులు ఫోన్ రాగానే ముందూ వెనకా చూసుకోకుండా తీసి మాట్లాడుతుంటారు.





నగరంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులు

హలో.. హలో.. అంటూ వాహనాన్ని ఒక్కసారిగా ఆపేస్తుండటం వల్ల వెనుక వస్తున్న వాహనదారులు వారిని ఢీకొంటున్నారు. జిల్లాలోని పలు పోలీస్‌స్టే షన్ల పరిధిలో జరిగిన ప్రమాదాల్లో సెల్‌ఫోన్ డ్రైవిం గ్ కేసులు కూడా ఉంటున్నాయి. ఇలాంటి ప్రమా దాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా కర్నూలు నగ రంలో ఎంపిక చేసిన మార్గాల్లో పహారా కాస్తూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిని అడ్డ గించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు జరిమానాలు విధిస్తున్నారు.

బ్లూ టూత్‌లు వాడితే చలానాలు ఉండవా..

బ్లూ టూత్, డివైజ్ ఇయర్‌ఫోన్ల వినియోగం పెరుగు తోంది. ఇలాంటి వారికి ట్రాఫిక్ పోలీసులు చలా నాలు విధించడం లేదు.. కేసులూ నమోదు చేయడం లేదు. ఇదే అదునుగా కొందరు బ్లూ టూత్‌తో పాటలు కూడా వింటూ డ్రైవింగ్ చేస్తూ పక్కన వెళ్లే వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తుంటారు. దీనివల్ల కూడా ప్రమాదాలు జరుగు తున్నాయి.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ పట్టుబడితే రూ.1,035 జరిమానా



సెల్‌ఫోన్ మాట్లాడుతూ పట్టుబడితే నూతన చట్టం ప్రకారం రూ.1035 జరి మానా చెల్లించాల్సిందే. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవు. దీనిపై వాహనదారులకు ముఖ్య కూడళ్లలో లౌడ్ స్పీకర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. రోడ్డు ప్రమా దాలు ఎక్కడ జరిగినా, ఇబ్బందికరంగా వాహ నాలు నడిపినా 100కు డయల్ చేసి సమాచారమి వ్వండి.

– మన్సురుద్దీన్, ట్రాఫిక్ సీఐ,కర్నూలు

మూడుసార్లు పట్టుబడితే లైసెన్స్ రద్దు



సెల్‌ఫోన్ మాట్లాడుతూ మూడుసార్లు పట్టుబడిన తర్వాత మళ్లీ అదే ఉల్లం ఘనకు పాల్పడితే పోలీసు శాఖ సిఫారసు మేరకు లైసెన్స్ రద్దు అవుతుంది. పని ఒత్తిడి కారణంగా సమయం వృథా ఎందుకని భావించి కొందరు వాహన డ్రైవింగ్‌లోనే సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది నిబంధ నలకు విరుద్ధం. ఫోన్ వస్తే వాహనాన్ని పక్కన ఆపి మాట్లాడాలి.

– రమేష్, ఆర్‌టీఓ,కర్నూలు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

కర్నూలు(సెంట్రల్) : టీడీపీ ప్రభుత్వం వైద్య కళాశా లల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు అబ్దుల్లా, నగేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సుందరయ్య సర్కిల్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర చేస్తోం దన్నారు. ఎన్ఎంసీ అనుమతులు ఇచ్చిన కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం కేం ద్రానికి లేఖ రాయడం సిగ్గు చేటన్నారు. సీఎం చంద్ర బాబునాయుడు వైద్య కళాశాలలను గుజరాత్ తర హాలో పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్ విధానంలో నిర్మిం చాలని చూడటం దారుణమన్నారు. తక్షణమే ప్రైవేట్ పరం చేసేందుకు విడుదల చేసిన జీఓలు 107,108లను రద్దు చేయాలన్నారు. లేదంటే విద్యార్థి లోకం రోడ్లపైకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, నాయకులు

మదర్సాలు ఆధునిక విద్యను అందిపుచ్చుకోవాలి

కర్నూలు సిటీ: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ముస్లిం విద్యార్థులు రాణించేలా, మదర్సాలు ఆధునిక విద్యను అందిపుచ్చుకుని, ఆ దిశగా విద్యాబోధన సాగించాలని షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ చైర్మెన్ డా.ఖదీర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని కొత్తపేట యూసుఫ్ మసీదులో ముస్లిం మత పెద్దలు, విద్యావంతులు, మేధావుల సమావేశం జరి గింది. ఇందులో పేద ముస్లిం పిల్లల విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రిటైర్డ్ జాయిం ట్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్, యూసుఫ్ మసీదు ముతవల్లి సయ్యద్ ఖాలీద్ మాట్లాడుతూ మదర్సాల్లో చదువుకున్న విద్యార్థులు అక్కడితో ఆగి పోకుండా ఉన్నత చదువులు చదువుకునేందుకు అవ కాశం కల్పించాలన్నారు. ఇందుకు షాహీన్ గ్రూప్ సం స్థ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని ఆ సంస్థ చైర్మన్ హామీఇచ్చారు. కార్యక్రమంలో మౌలానా హాది, మౌలాన ఖదీర్, ఖాజా ముతాహిర్, , ఇంజినీర్ జుబేర్, ప్రిన్స్ ఖాజ, కాంట్రాక్టర్ అబ్దుల్‌ఖా న్ తదితరులు పాల్గొన్నారు.



విద్యా సంబంధ అంశాలపై సమావేశంలో చర్చిస్తున్న ముస్లిం పెద్దలు, షాహీన్ గ్రూప్ సంస్థల చైర్మన్

సఫాయి కర్మచారుల జాబితా రూపొందించండి


కర్నూలు(సెంట్రల్): సర్వే నిర్వహించి సఫాయి కర్మ చారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రొహిబిషన్ ఆఫ్ మాన్యువల్ యాక్ట్–2013 అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..మునిసిపాలిటీలు, ఆసుపత్రులు, రైల్వేలు, శానిటేషన్ జరిగే ప్రదేశాల్లో సఫాయి కర్మచారులు ఉం టారని, సర్వేచేసి జాబితాను తయారు చేయాలని సూచించారు. ఇందుకోసం డివిజనల్ స్థాయిలో కమి టీలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమం లో ఎంపీ బి.నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా ఎస్పీ బిందుమాధవ్,జేసీ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో చిరంజీవి, ఆర్ డీఓలు ఎం.శేషిరెడ్డి, రామలక్ష్మి పాల్గొన్నారు.

వంద శాతం పురోగతి సాధించాలి

ఆస్పిరేషనల్ బ్లాక్‌ల్లో ఎంపికైన హోళగుంద, మద్ది కెర, చిప్పగిరి మండలాల్లో నిర్దేశించిన ఆరు సూచి కల్లో వంద శాతం పురోగతి సాధించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆస్పి రేషనల్ బ్లాక్‌లపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..గర్భిణుల వివరాల నమోదు, మధుమేహ పరీ క్షలు, హైపర్ టెన్షన్ పరీక్షలు, గర్భిణులకు పోషకా హారం, సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ, స్వయం సహాయక సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ అందజేయ డంలో వంద శాతం పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, సీపీఓ హిమ ప్రభాకరరాజు, డీఆర్‌డీఏ పీడీ సలీంబాషా, ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, పశు సంవర్ధక శాఖ జేడీశ్రీనివాస్, ఐసీడీఎ స్‌పీడీ వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

షూటింగ్‌బాల్ క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తా

కర్నూలు (టౌన్): జిల్లాలో షూటింగ్ బాల్ క్రీడా భివృద్ధికి సహకారం అందిస్తానని న్యాయవాది శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గుడ్‌షెప్పర్డ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో జాతీయ షూటింగ్ బాల్ క్రీడా దినోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సం వత్సరం సెప్టెంబర్ 20 వ తేదీన జాతీయ షూటింగ్ బాల్ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు మాట్లాడుతూ షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గంలో సభ్యుడిగా కర్నూ లుకు చెందిన షూటింగ్ బాల్ రాష్ట్ర కార్యదర్శి పరు శరాముడు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు

అవీ-ఇవీ

మొక్కల సంరక్షణతోనే మనుగడ

కర్నూలు (టౌన్): మొక్కలు నాటి వాటిని సంరక్షి స్తేనే మానవ మనుగడ సాధ్యమని నగరపాలక కమిషనర్ ఎస్. రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో నగర పాలక కమిషనర్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు అవకాశం ఉన్న చోట మొక్కలు నాటి కాపాడా లన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగు పడాలి

పలువీధుల్లో పారిశుద్ధ్యం మెరుగు పడాలని నగ రపాలక కమిషనర్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పాతబస్టాండ్ పరి ధిలోని అధికారులతో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.

నేడు నగరంలో విద్యుత్ కోత

కర్నూలు న్యూసిటీ : నగరంలో శనివారం ఉద యం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ కోతలు విధించనున్నట్లు ఆ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు శేషాద్రినాయుడు శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. గణేష్ నగర్, రామచంద్రమిషన్ ఏరియా, రెవెన్యూ కాలని, సోమిశెట్టినగర్, మదర్ ల్యాండ్, సాయివైభవ్ కాలనీ, జంపాల అపార్టుమెం ట్, నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీల్లో విద్యుత్ కోతలు ఉంటాయని, ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

విరివిగా మొక్కలు నాటండి

కర్నూలు (రూరల్) : విరివిగా మొక్కలు నాటి కాపాడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామంలోని డైట్ కాలేజీలో ఎంపీ బస్తిపాటి నాగ రాజు, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగి రితో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంతో పర్యా వరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాలను, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల, ఆర్‌డీఓ శేషిరెడ్డి, డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైపర్‌లో ఫార్మకో విజిలెన్స్ అవగాహన సదస్సు

కర్నూలు సిటీ: మదర్ థెరిస్సా ఫార్మసీ కాలేజీలో శుక్ర వారం ఫార్మకో విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సుకు ఫార్మకాలజీ విభాగాధిపతి డా.పి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫార్మకో విజిలెన్స్ విభాగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. అనంతరం ఫార్మకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.భాను ప్రకాష్, ఫార్మకాలజీ అసోసి యేట్ డి.సతీష్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో కాలేజీ అకడమిక్ డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్, అకడమిక్ అడ్వైజర్ డా.స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది పోస్టర్ల ఆవిష్కరణ

కర్నూలు(సెంట్రల్): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలపై వ్యవసాయ శాఖ రూపొందించిన పొలం పిలుస్తోంది పోస్టర్లను కలెక్టర్ పి.రంజిత్‌బాషా మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు వ్యవసాయంలో వచ్చే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. మట్టికి తగ్గ ట్లుగా ఎరువులు వాడే విధానంపై అవగాహన కల్పిం చాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసా యాధికారి పీఎల్ వరలక్ష్మీ పాల్గొన్నారు.

చెప్పుకునేంత మంచి పాలన ఏదీ?

- సూపర్ సిక్స్ పథకాలను ఎక్కడ అమలు చేశారో చెప్పాలి
- సీఎం చంద్రబాబుకు సీపీఎం డిమాండ్

కర్నూలు(సెంట్రల్): మంచి ప్రభుత్వం అని చెప్పకు నేంత గొప్ప పాలన ఏమి చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ సీఎం చంద్రబాబునాయు డును ప్రశ్నించారు. 100 రోజుల పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేయలే దన్నారు. అలాంటప్పుడు మంచి పాలన ఎలా అవు తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం కల్లూరు లోని సూర్యనారాయన్ భవన్‌లో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేసేందుకు ఇంటికి వచ్చి స్టిక్కర్లను అంటించే టీడీపీ నాయకు లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పెన్షన్ల పెం పు తప్పా మరేమి చేయలేదన్నారు. అమ్మకు వం దనం పేరుతో రూ.15 వేలు, రైతు భరోసా రూ.20 వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ఎక్కడ చేశారని ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖ స్టీలు ప్లాంట్ ప్రైవే టీకరణ అవుతుంటే కేంద్రాన్ని నిలదీయడంలో చం ద్రబాబు విఫలమయ్యారని ఆరోపించారు. కడప స్టీలు ప్లాంటు, విశాఖ రైల్వే జోన్లపై మాట్లాడాలని టీడీపీ నాయకులకు హితవు పలికారు. కర్నూలు – విజయవాడల మధ్య ఇంటర్ సిటీ రైలును తీసుకురా వాలని మంత్రి టీజీ భరత్‌కు సవాల్ విసిరారు. గతం లో సీపీఎం పోరాటాల ఫలితంగా కర్నూలు–హైద రాబాద్‌ల మధ్య ఇంటర్ సిటీ రైలు వచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.నిర్మల, టి.రాముడు, ఆర్. నరసింహులు, కె.సుధాకరప్ప, ప్రభాకర్, మహ్మ ద్‌రఫీ, ఉసేన్‌బాషా, మల్లికార్జున,రామకృష్ణ,ఏసు,శం కర్, ఆనంద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డి.గౌస్‌దేశాయ్

అవయవదానంతో ఇతరులకు పునర్జన్మ

- ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఆడ శిశువులను గర్భంలోనే తుడిచి వేయడం చట్టరీత్యా నేరం
- జిల్లా ఏడో అదనపు జడ్జి జి.భూపాల్‌రెడ్డి

కర్నూలు(సెంట్రల్) : అవయవదానంతో ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, అలాగే మరి కొందరికి పునర్జన్మ ఇవ్వొచ్చని జిల్లా ఏడో అదనపు జడ్జి జి.భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలె క్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవయవదానం, పీసీ అండ్ పీఎన డీటీ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..అవయవదానంపై ప్రజల్లో మరింత అవగా హన పెరగాలన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఇం దుకోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను ఏర్పాటు చేస్తే అం దులో వారి పేర్లను నమోదు చేసేందుకు వీలుగా ఉంటుందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలపై మాట్లా డుకోవడం దురదృష్టకరమన్నారు. ఆడశిశువులను గర్భంలోనే తుడివేయడం చట్ట రీత్యా నేరమని చెప్పారు. ఇటీవల 18 మంది జూనియర్ సివిల్ జడ్జిల ఎంపిక జరిగితే అందులో 16మంది మహి ళలే ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం 350 మంది మహిళలు జూనియర్ సివిల్ జడ్జీలుగా పనిచేస్తున్నారన్నారు. ఆడ బిడ్డలకు జన్మనిస్తే వార అబ్బాయిల కంటే మెరుగ్గా జీవితం లో రాణిస్తారని, ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లా డుతూ....పీసీఅండ్ పీఎన్‌డీటీ సమావేశాన్ని నాలుగు గోడల మధ్య కంటే బహిరంగ సమావేశం గా నిర్వహించుకోవడంతో ఎంతో మందికి లింగని ర్ధారణపై అవగాహన కలుగుతుందన్నారు. కర్నూలు జిల్లాలో 1000 మంది పురుషులకుగాను 960 మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నారని, ఇష్టానుసారంగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం చిన్న వయసు లోనే ప్రాణాలు కోల్పోయిన కృష్ణవేణి అవయ వాలను డోనేట్ చేసిన కుటుంబ సభ్యులను కలె క్టర్, జడ్జి సన్మానించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్‌డీఓ రామలక్ష్మి, డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్‌రాజు, దిశా డీఎస్పీ శ్రీనివాస ఆచారి, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి సీఈఓ సునీల్ పాల్గొన్నారు.

విద్యా రంగం పరిరక్షణకై ఉద్యమించండి

కర్నూలు సిటీ: విద్యారంగం పరిరక్షణకు ఉద్యమిం చాలని ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.రామ శేషయ్య పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు శతజయంతి సందర్భంగా విద్యను, సంస్కృతిని, మానవత్వాన్ని కాపాడాలనే అంశంపై శుక్రవారం ఎస్టీయూ భవనంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రామ శేషయ్య, ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.హరీష్‌కుమార్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని మొదటగా ఏపీలో అమలు చేయడంతో ప్రాథమిక విద్య నాశనం అయ్యిం దన్నారు. అనంతరం రిటైర్డ్ లెక్చరర్ జేబీ కృష్ణయ్య, ఏఐఎంఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.తేజోవతి ప్రసం గించారు. సమావేశంలో ఏఐడీఎస్ఓ నగర కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా హెచ్.మల్లేష్, సభ్యులుగా అంజి, రమేష్, ఇర్ఫాన్, మరో 16 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఈ ఏడాది నవంబరు 27నుంచి 29వ తేది వరకు ఢిల్లీలో జరిగే 10వ అఖిల భారత విద్యార్థుల మహాసభల వాల్‌పోస్ట ర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కారుచీకట్లో కాంతి కిరణం నారాయణ గురు

కర్నూలు(అర్బన్): బహుజనులకు విద్య అందుబా టులో లేని సమయంలో కారు చీకట్లో కాంతి కిరణం లా విద్య కోసం పోరాడిన మహనీయులు నారా యణ గురు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. నారాయణగురు 96వ వర్ధంతి సందర్భం గా శుక్రవారం స్థానిక బీ క్యాంప్‌లోని వేదిక జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మహిళా నేతలు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సమా నత్వం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆయన అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ దేవాలయాలనే పాఠశాలలుగా మార్చి చదువు నేరి ్పంచిన గొప్ప వ్యక్తి నారాయణగురు అని కొనియా డారు. ఆయన ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తు మహిళా ఐక్యవేదిక పనిచేస్తుందన్నారు.

ఆందోళనబాటలో పీహెచ్‌సీ వైద్యులు

కర్నూలు(హాస్పిటల్): గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యమం దించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఆందోళనబాట పట్టారు. వారి భవిష్యత్‌కు బంగారుబాట వేసే ఇన్‌సర్వీస్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కుదించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్‌ను అంధకారం చేయడమేనని వారు ఆవేదన చెందుతున్నారు. ఇన్‌సర్వీస్ కోటాను దృష్టిలో ఉంచుకునే పల్లెల్లో వైద్యం చేస్తున్నామని, ఇప్పుడు తమ ఆశలపై నీళ్లు పోయడ మేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం నుంచి వారు జిల్లా వ్యాప్తంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పేద ప్రజలకు అత్యుత్తమ స్థాయిలో వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగం బలోపేతానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైద్యరంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఒక్కో అడుగు వేసుకుంటూ వెళుతోంది. నిన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణా లను అప్పుడల చేయించి వాటిని ప్రైవేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేయగా తాజాగా పల్లెల్లో పనిచేస్తున్న వైద్యులకు ఇన్‌సర్వీస్ కోటాను తగ్గించి వారి ఆశలపై నీళ్లు చల్లింది. ఈ మేరకు జీవో నెం .85ను జారీ చేసి వారి భవిష్యత్‌ను అంధకారం చేసింది. తమకు వ్యతిరేకంగా ప్రభు త్వం జారీ చేసిన జీవో నెం.85ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ, అత్యవసర సేవలను వైద్యులు బహిష్కరిం చారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి,అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ ఎల్. భాస్క ర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాగా ఈనెల 23న చలో విజయ వాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రఘురామిరెడ్డి తెలిపారు.



వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న వైద్యులు